ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కొమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.
నిజామాబాద్ సిటీ, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305





తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
బుధవారం 17 ఏప్రిల్ 2024 పేజీలు 8


# రికార్డు స్థాయిలో 2.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

### ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దేవేంద్ర సింగ్ చౌహాన్ వెల్లడి

### కేంద్రాల నిర్వహణ బాగుందని కితాబు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 16:**
యాసంగి సీజన్ కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాలలో ప్రభుత్వపరంగా నెలకొల్పిన కొనుగోలు కేంద్రాల ద్వారా రికార్డు స్థాయిలో ఇప్పటికే 2.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేయడం జరిగిందని, ధాన్యం విక్రయించిన రైతులకు వెంటదివెంట బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దేవేంద్ర సింగ్ చౌహాన్ తెలిపారు. మంగళవారం ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,

మిగతా 2లో..

# "చేయి" అందిస్తున్న ఘర్‌వాపసీ



## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్

### త్వరంలో నిజామాబాద్ మేయర్

### ఆర్మూర్ ఎంపిపి పీఠం హస్తం ఖాతాలోకి

### బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి పెరుగుతున్న వలసలు

### స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పార్టీ మారుతున్న నేతలు



**(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి, ఎడ్ల సంజీవ్)**
నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్‌కు పాతరోజులు రానున్నాయా అని అనిపిస్తుంది. గతంలో కాంగ్రెస్ జండా పట్టి జేజేలు కొట్టిన వారు బిఆర్ఎస్‌లో చేరి పదేళ్ల పాటు అయా స్థాయిల్లో పదవులు అనుభవించారు. బిఆర్ఎస్ నుంచి అధికారం కాంగ్రెస్ చేతిలోకి రావడంతో ఇప్పుడు ఘర్‌వాపసీకి గిరాకి పెరిగింది. సర్పంచ్, కౌన్సిలర్ నుంచి మొదలు కొంటే ఎమ్మెల్యే స్థాయిలో పోటీ చేసిన వారు సైతం తిరిగి కాంగ్రెస్‌లో చేరడం గమనర్హం. నిజామాబాద్ జిల్లాకు చెందిన నాయకుడు డి.రాజేశ్వర్ రెండుసార్లు బిఆర్ఎస్‌లో ఎమ్మెల్సీగా, అ తర్వాత రాష్ట్ర క్రిష్టియన్ మైనారిటీ ఛైర్మన్‌గా పని చేసారు. మంగళవారం సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే ఆర్మూర్ ఎంపిపి పస్క నర్సయ్య ఎమ్మెల్సీ, పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇలా బిఅర్ఎస్‌లో అయా స్థాయిలలో కీలక పాత్ర పోషించిన వారు పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరడంతో బిఅర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారింది. డిసిసిబి ఛైర్మన్ కోసం ప్రశాంత్‌రెడ్డికి అత్యంత నమ్మకంగా ఉండే డిసిసిబి వైస్ ఛైర్మన్ రమేష్‌రెడ్డితో డిసిసిబి డైరెక్టర్లు, మార్క్ ఫెడ్ ఛైర్మన్ మార గంగారెడ్డిలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇలా ఇటీవల అయా పదవులలో ఉన్నవారు పార్టీలో చేరి తమ పదవులను పదిలం చేసుకుంటున్నారు. మరోవైపు అయా స్థాయి పదవుల్లో ఉండి బిఅర్ఎస్‌లో కొనసాగుతున్న వారు సైతం అటు కాంగ్రెస్, ఇటు బిఅర్ఎస్ వైపునకు వెళ్లకుండా తటస్థంగా ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత పార్టీ మారేందుకు సన్నద్ధం చేసుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఫలితాలను బట్టి పార్టీలు మారేందుకు ఏర్పాట్లు చేసుకోవడం విశేషం.

మిగతా 2లో..



# మా భూమి మాకు ఇప్పియ్యండి...

### ...చిమ్రజ్ పల్లి గ్రామానికి చెందిన పూర్ణచందర్ రావు

### మాజీ సర్పంచ్ ప్రోద్బలంతో కబ్జా చేసిండని ఆరోపణ.

**ప్రజాజ్యోతి, నందిపేట్. ఏప్రిల్ 16:**
నందిపేట్ మండలం చింరాజ్ పల్లి గ్రామ శివారులోని తమ భూమిని అదే గ్రామ మాజీ సర్పంచ్ అండతో నందిపేట కు చెందిన సోడల రాజు కబ్జా చేశాడని చిమ్రజ్ పల్లి గ్రామానికి చెందిన పూర్ణచందర్ రావు ఆరోపించారు. నందిపేట్ మండల కేంద్రంలో పూర్ణచందర్ రావు కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. చింరాజ్ పల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ గల 56/1/102,

మిగతా 2లో..

# సీ.ఎం. రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన చాంద్ పాషా

**మోర్తాడ్, ఏప్రిల్ 16, ప్రతినిధి షేక్ హుస్సేన్, (ప్రజా జ్యోతి):**
హైదరాబాద్ లో మంగళవారం జరిగిన గల్ఫ్ భరోసా ఆత్మీయ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పాల్గొన్న టీ.పీ.సీ.సీ. ఎన్నారై సెల్ కన్వీనర్ షేక్ చాంద్ పాషా గల్ఫ్ కార్మికుల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో



గల్ఫ్ కార్మికుల సమస్యలను ప్రస్తావించిన. గల్ఫ్ కార్మికుల సంక్షేమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు.. గల్ఫ్ కార్మికులకు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి వారి జీవితాలకు అండగా నిలిచింది కాంగ్రెస్ సర్కార్ అన్నారు.

## మా భూమి మాకు ఇప్పియ్యండి...

(మొదటిపేజీ తరువాయి..)

56/1/34, 56/1/74, 56/1/82/2, నాలుగు ఏకరాలు 56/1/21/1,56/1/23/2, 56/1/25/1,56/1/35/1, 56/1/37 సర్వే నంబర్ లో 3 ఎకరాల 39 గంటల భూమిని ప్రజా ప్రతినిధులతో కలిసి రాజు కబ్జా చేయడానికి దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. తమ భూమిలో చదును చెయ్యడానికి ట్రాక్టర్ తో వెళ్తే పనులు చేయకుండా వేరే కులాల



వారిని పంపించి అడ్డుకోవడంతో పాటు తమపై దాడి చేస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ లో వారి పై పిర్యాదు చెయ్యడంతో పాటు, కోర్టు వెళ్తే తమకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ గత నాలుగేళ్ల నుంచి తమ పై దౌర్జాన్యాలు ఆగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గత వారం భూమిలో పనులు చేస్తున్న తమ ను కానిస్టేబుల్ ను పంపించి పనులు అడ్డుకున్నారని అన్నారు. గుత్ప ఎత్తిపోతలకు సంబంధించిన ప్రభుత్వ నష్ట పరిహారం తమకు లభించిందని అన్నారు. మాజీ సర్పంచ్ తోట గణేశ్, సోడల రాజు ల నుంచి తమకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరినట్లు వారు చెప్పారు. ఈ సమావేశంలో పూర్ణచంద్రరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# "చేయి" అందిస్తున్న ఘర్‌వాపసీ

(మొదటిపేజీ తరువాయి..)

### స్థానిక పదవులే లక్ష్యం...

చిన్నోళ్లకు చిన్న పదవులు, పెద్దోళ్లకు పెద్ద పదవులు అన్నట్లు ఎవరికి వారే పదవుల పందేరంలో ఆలోచనలో పడ్డారు. ఇప్పటికే బిఆర్ఎస్‌లో పదవులలో ఉన్నవారు తమ పదవులను కాపాడుకునేందుకు కొత్త మార్గాలను వెతుకుంటున్నారు. అందుకోసం అవకాశం ఉన్న పార్టీలే లక్ష్యంగా మార్పులు చేర్పులు చేసుకుంటున్నారు. దీనికి తోడు పార్లమెంట్ ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో కిందిస్థాయి నేతలు మరిన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అందులో ముఖ్యంగా ఏ పార్టీలో చేరాలి, ఏ పార్టీలో చేరితో ప్రయోజనం ఉంటుందని లెక్కలు వేసుకుంటున్నారు. ఎవరికి వారే లెక్కలు వేసుకొని మెడలో కండువాలు మార్చుకుంటున్నారు. ఇలా సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో వారు తటస్థంగా ఉన్నప్పటికి ఎంపిటీసీలు, ఎంపిపిలు, జడ్పీటీసీలు, ఛైర్మన్లు, వివిధ స్థాయిలో పదవులలో ఉన్నవారు సైతం సమాలోచనలు చేస్తున్నారు. కొందరు అయితే వెంటనే తమ నాయకులను అనుసరించి పార్టీ మారుతున్నారు.

### తప్పని అవిశ్వాసం...

కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన కొద్ది రోజుల్లోనే స్థానిక సంస్థల్లో ఉన్న పదవులపై కన్నేసారు. ముఖ్యంగా మున్సిపాలిటీలతో పాటు వివిధ స్థాయిలో ఉన్న పదవులపై దృష్టి పెట్టారు. ఇప్పటికే డిసిసిబి బ్యాంకు ఛైర్మన్ పదవితో పాటు ఆర్మూర్, బోధన్ మున్సిపల్ ఛైర్మన్ పదవులను ఖాతాలో వేసుకున్నారు. దీంతో ఐడిసిఎంఎస్ ఛైర్మన్ సాంబారి మోహన్, ఆర్మూర్ ఎంపిపి పస్క నర్సయ్య పదవులను కాపాడుకోవడం కోసం బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ప్రస్తుతం భీంగల్ మున్సిపాలిటీతో పాటు పలు ఎంపిపిలు సైతం అవిశ్వాసాలతో కాంగ్రెస్ ఖాతాలో పడనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ నేతలు బలం, బలగం పెంచుకునేందుకు ఘర్‌వాపసీ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు. ఇది పార్లమెంట్ ఎన్నికల్లో అలాగే ఏ మేరకు ఫలితాలు ఇస్తాయో వేచి చూడాలి.

### త్వరంలో నిజామాబాద్ మేయర్...

నిజామాబాద్ నగర మేయర్ నీతూకిరణ్ శేఖర్ సైతం త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరతున్నారనే ప్రచారం ఊపందుకుంది. బిఆర్ఎస్ ఖాతాలో ఉన్న కీలకమైన నిజామాబాద్ నగర మేయర్ పీఠంపై కాంగ్రెస్ కన్నేసారు. ఇప్పటికే నిజామాబాద్ అర్బన్ ఇంచార్జిగా ఉన్న షబ్బీర్‌అలీతో పాటు ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ దీని కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసారు. సామాజిక పరంగా పావులు కదిపి జిల్లా కేంద్రంలో కీలకమైన మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన కార్పోరేటర్‌ను మేయర్‌ను చేయాలని చక్రం తిప్పారు. కానీ ఈ వ్యవహారం కొంత ఇబ్బందికరంగా మారడంతో కాంగ్రెస్‌లోని మరో నేత పావులు కదిపి ఏకంగా నగర మేయర్ నీతూకిరణ్‌శేఖర్‌ను పార్టీలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఈ సయోధ్య కుదిరితే త్వరంలోనే మేయర్ కాంగ్రెస్ కండువా కప్పుకోవడం ఖాయమనే ప్రచారం జోరుగా ఉంది. ఏం జరుగుతుందో చూద్దాం మరి.

# రికార్డు స్థాయిలో 2.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

(మొదటిపేజీ తరువాయి..)

పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తదితరులతో కలిసి జిల్లాలోని రైస్ మిల్లులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. అంతకుముందు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం అయ్యారు. అనంతరం గుండారం గ్రామంలోని జై గణేష్ ప్యాడీ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్(రైస్ మిల్)ను సందర్శించి, ధాన్యం మర పడుతున్న తీరును, స్టాక్ నిల్వలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందల్వాయి మండలంలోని గన్నారం, చంద్రయాన్ పల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించి, మాయిశ్చర్ యంత్రం ద్వారా తానే స్వయంగా తేమ శాతాన్ని కొలిచారు. 17 శాతానికి లోబడి తేమ శాతం ఉండేలా చూసుకోవాలని, ఈ మేరకు ఎఫ్.ఏ.క్యూ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా రైతులు ధాన్యం తెచ్చేలా వారికి అవగాహన కల్పించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ అధికారులకు సూచించారు. కేంద్రాలలో రికార్డులను పరిశీలించి, ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారు అనే వివరాలను ఆరా తీశారు. ఈ కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులు పల్లా సందీప్, మల్లయ్య, చెవుల పెద్ద సాయిలును సెల్ ఫోన్ ద్వారా సంప్రదించి, బిల్లుల చెల్లింపులు జరిగాయా?...కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఎదురయ్యాయా?...సిబ్బంది ప్రవర్తన ఎలా ఉంది?... తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. బిల్లులు తమ బ్యాంకు ఖాతాలలో జమ అయ్యాయని, కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని, సకాలంలో ధాన్యం తూకం జరిగిందని రైతులు తెలుపగా, ప్రిన్సిపల్ కార్యదర్శి సంతృప్తి వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అభినందిస్తూ, వారికి ప్రశంసాపత్రాలు అందజేయాలని తన కార్యాలయాల అధికారులను ఆదేశించారు. ఇదే తరహాలో కొనుగోలు కేంద్రాలను సజావుగా నిర్వహించాలని, రైతులకు అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచుతూ బిల్లుల చెల్లింపుల్లో జాప్యానికి తావులేకుండా వెంటదివెంట ట్యాబ్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు.

### మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం

కాగా, రాష్ట్రంలోని రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దేవేంద్ర సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు, రైస్ మిల్లర్లు ఇబ్బందిపడకూడదనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని అన్నారు. జిల్లా పర్యటనకు హాజరైన ప్రిన్సిపల్ సెక్రెటరీ డీ.ఎస్.చౌహాన్, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ, బిల్లుల చెల్లింపులు, సీఎంఆర్ కేటాయింపులు తదితర వాటిపై ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఇదివరకటితో పోలిస్తే రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మిల్లింగ్ తదితర అంశాలలో ప్రస్తుతం పరిస్థితిలో ఎంతో మార్పు వచ్చిందని, స్పష్టమైన ప్రగతి కనిపిస్తోందన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుండి కూడా ఆశించిన రీతిలో సహాయ, సహకారాలు లభిస్తున్నాయని ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలిపారు. 2018 – 2019 సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న ట్రాన్స్ పోర్ట్ చార్జెస్ విషయమై భారత ఆహార సంస్థతో సమావేశం నిర్వహించి, సంబంధిత కేంద్ర ప్రభుత్వ అధికారులను ఒప్పించి రూ. 900 కోట్ల నిధులను మంజూరు చేయించామని గుర్తు చేశారు. దీనివల్ల మిల్లర్లకు ఎంతో లాభం జరిగిందని అన్నారు. ఇదే విధంగా గత చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్న హ్యాండ్లింగ్ చార్జెస్ బకాయిలను సైతం ఇప్పించేందుకు గట్టిగా కృషి చేస్తున్నామని, మరో నెల, రెండు నెలల వ్యవధిలో ఈ సమస్య కూడా పరిష్కారం అవుతుందని ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆశాభావం వ్యక్తం చేశారు. వీటితో పాటు ఇతర సమస్యలను సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వారి పరిష్కారానికి చొరవ చూపుతామని అన్నారు. అయితే, సీ.ఎం.ఆర్ కేటాయింపులు లక్ష్యానికి అనుగుణంగా సకాలంలో జరిగేలా ధాన్యం మిల్లింగ్ చేయాలని మిల్లర్లకు సూచించారు. ముఖ్యంగా పారాబాయిల్డ్ బియ్యం నిల్వల అవసరం ఎక్కువగా ఉన్నందున ఏమాత్రం విరామం లేకుండా మిల్లింగ్ జరిపించాలని అన్నారు. తెలంగాణతో పాటు కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు సైతం మన రాష్ట్రం నుండే బియ్యం ఎగుమతి జరుగుతున్నందున నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. మిల్లింగ్ విషయంలో నిజామాబాద్ జిల్లా రైస్ మిల్లర్లకు మంచి పేరు ఉందని, దానిని నిలబెట్టుకోవాలని సూచించారు.

### రికార్డు స్థాయిలో 2.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి

రాష్ట్రంలో ఈసారి యాసంగి సీజన్ లో ఇప్పటికే రికార్డు స్థాయిలో 2.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దేవేంద్రసింగ్ చౌహాన్ వెల్లడించారు. గతేడాది ఈ సమయానికి కేవలం 233 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ జరిగిందని, ఈసారి ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున రైతుల నుండి ధాన్యం సేకరించామని తెలిపారు. అవసరమైతే ఇంకనూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లు, ఇతర మౌలిక సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం నిల్వలు రాకుండా తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు.

కాగా, రబీ సీజన్ ధాన్యం సేకరణ కోసం జిల్లాలో 480 కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రిన్సిపల్ సెక్రెటరీ డీ.ఎస్.చౌహాన్ దృష్టికి తెచ్చారు. నిజానికి 466 కేంద్రాలను ఏర్పాటు చేసి, 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకోగా, రైతుల అవసరాలను గుర్తిస్తూ మొత్తం 480 కేంద్రాలను అందుబాటులో ఉంచామన్నారు. వీటిలో ఇప్పటికే 373 కేంద్రాలలో కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని, లక్షా 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయ్యిందని వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రూ. 98 కోట్ల బిల్లులను రైతులకు చెల్లించడం జరిగిందన్నారు. గన్నీ బ్యాగుల కొరత లేదని, 90 లక్షల వరకు అందుబాటులో ఉన్నాయని, కొత్త గన్నీ బ్యాగులు కూడా జిల్లాకు సరఫరా అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. సీ.ఎం.ఆర్ లక్ష్య సాధనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి, డీ ఎస్ ఓ చంద్ర ప్రకాష్, సివిల్ సప్లైస్ డీ.ఎం జగదీశ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు. అంతకుముందు జిల్లాకు చేరుకున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ చౌహాన్ కు ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద జిల్లా అధికారులు పూల బొకేలు అందించి స్వాగతం పలికారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 16 :** రెంజల్ మండలంలోని కునేపల్లి గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందని అధికారులకు సమాచారం రావడంతో అడ్డుకున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి తెలిపారు. మంగళవారం కునేపల్లి గ్రామానికి చెందిన 14 సంవత్సరాల యువతికి, మహారాష్ట్రకు చెందిన యువకునితో వివాహం జరుపుతున్నారని 1098 మరియు డయల్ 100 కు సమాచారం రావడంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బాల్య వివాహాన్ని అడ్డుకున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం అమ్మాయికి సంబంధించిన కుటుంబీకులతో మాట్లాడి కౌన్సిలింగ్ నిర్వహించిన ట్లు ఐ సి పి ఎస్ కౌన్సిలర్ జమురు, చైల్డ్ లైన్ టీం మెంబర్ ముజాహిద్ లు పేర్కొన్నారు. వీరి వెంట హెడ్ కానిస్టేబుల్ సునీత, పంచాయతీ కార్యదర్శి శివకృష్ణ, గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు.



# దమ్మ అశోకరాజ్య స్థాపనకు పునరంకితమవుదాం

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 16:** భారతదేశ కీర్తి ప్రతిష్టను ప్రపంచానికి చాటిన ఏకైక ధర్మ చక్రవర్తి మహా సామ్రాట్ అశోక చక్రవర్తి 2368వ జయంతి కార్యక్రమాన్ని నేడు ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత, వామపక్ష,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజనల్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య, జమాతే ఇస్లామీ హింద్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ రఫీ, అబ్దుల్ జబ్బర్,మహమ్మద్ సాజిద్, మరియు ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ మూగ ప్రభాకర్, ఉపాధ్యక్షులు షెట్పెల్లి నారాయణ, ఆల్ మాలా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంగరి ప్రదీప్,ఆర్మూర్ మున్సిపల్ కార్మిక సంఘ అధ్యక్షులు పింజ అశోక్ లు పాల్గొని సామ్రాట్



అశోకుని చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ 32 లక్షల 56వేల కిలోమీటర్ల సువిశాల అఖండ భారతాన్ని 42సంవత్సరాల పాటు ఏకచత్రాధిపత్యంగా పరిపాలించిన గొప్ప చక్రవర్తి అశోకుడని కొనియాడారు. అశోక చక్రవర్తి తన సంక్షేమ ప్రజా పాలనలో ప్రజలంతా తన బిడ్డలని ధర్మమే సమస్త జీవకోటిని రక్షిస్తుందని బలంగా నమ్మి గౌతమ బుద్ధుని ధమ్మ సందేశాన్ని విశ్వవ్యాప్తం చేసి తన రాజ్యంలో మానవ విలువలు పెంపొందించిన గొప్ప రాజు అని వారు అభివర్ణించారు. అశోకుడి ప్రజా సంక్షేమ స్వర్ణ యుగ పాలనలోని అశోక ధర్మ చక్రం మన జాతీయ పతాకంలో అలాగే సారనాథులోని అశోకుడు ప్రతిష్టించిన ఏకశిలా స్తంభం మీద నాలుగు సింహాల తలాటం మన దేశ అధికార ముద్రకు నిదర్శనం అని పేర్కొన్నారు.బుద్ధుడు ప్రబోధించిన దమ్మ మార్గాన్ని అశోక చక్రవర్తి ప్రజాసంక్షేమ పాలనను బాబాసాహెబ్ అంబేద్కర్ కోరుకున్న ప్రభుద్ద భారత్ నిర్మాణం దిశగా అశోకరాజ్య స్థాపన కై ప్రతి బహుజనుడు నడిచి బుద్ధుడు, అశోకుడు, అంబెడ్కర్ కళలు గన్న శోకం లేని,స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం లతో కూడిన పరిపాలన కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రచర్ల సాయిరాం,ప్రకాష్,రాజేష్,మోహన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోతంగల్ మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి కార్యకర్తలు.



**కోటగిరి, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి,**
పోతంగల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సంస్థగత నియామకాల్లో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల అధ్యక్షుడు ప్రకాష్ పటేల్ గారి ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శిగా సతీష్ మహారాజ్ సుంకిని, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా నయీముద్దీన్. తిరుమలాపూర్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ పటేల్ పోతంగల్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా మేదరి శంకర్ పోతంగల్ , మండల కార్యవర్గ సభ్యులుగా సంజు మహారాజ్ హంగర్గా ,రమేష్ పోతంగల్ , విజయకుమార్ తిరుమలపూర్, పోతంగల్ బూత్ అధ్యక్షులుగా మేత్రి శివ పోతంగల్ గార్ల ను లోనియమించడం జరిగింది. ఇందులో పాల్గొన్న వాళ్లు బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ గుడి గుట్ల శ్రీనివాస్ గారు. ఎంపీ పటేల్ గారు విజయ్ పటేల్ వెంకటేశ్వరరావు శంకర్ పటేల్ గజు పటేల్ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గారు బీజేవైఎం అధ్యక్షులు రాజ గౌడ్ గారు, శక్తి కేంద్ర ఇంచార్జీ సందీప్ బాక్ర ఫారం,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి మంగళ్ పహాడ్ రైతులు




**బోధన్ ఎప్రెల్ 16 (ప్రజా జ్యోతి)**
ఎడపల్లి మండలం మంగళ్ పహాడ్ గ్రామంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి సందీప్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభ నిర్వహించటం జరిగింది.... సభలో పలు అంశాలపై చర్చించి ప్రధాన సమస్యగా రూర్బన్ పథకం ద్వారా నూతనంగా నిర్మించిన వ్యవసాయ గిడ్డంగిని ఎడపల్లి ప్రాథమిక సహకార సంఘానికి అప్పగించుటకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని... ఈ వ్యవసాయ గిడ్డంగిని సొసైటీకి కాకుండా గ్రామ రైతులు మరియు గ్రామస్థుల అవసరాల నిమిత్తం ఉపయోగించుట కొరకు గ్రామ పంచాయతీకి అప్పగించాలని గ్రామ సభ ద్వారా గ్రామస్థులు రైతులు ఏకగ్రీవ తీర్మానం చేసి వినతి పత్రం పంచాయతీ ప్రత్యేక అధికారికి అందచేసారు.... ఈ విషయమై రైతులు మాట్లాడుతూ ఎడపల్లి సొసైటీ వారు జిల్లా కలెక్టర్ కి తప్పుడు నివేదిక సమర్పించి గ్రామంలో నూతనంగా నిర్మించిన గిడ్డంగిని స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని,, ఎరువుల నిల్వ కోసం సొసైటీ వారు కావాలనుకుంటే గ్రామంలో రెండు గిడ్డంగిలు ఉన్నాయని అందులో ఒకటి అప్పగిస్తాని, నూతనంగా నిర్మించిన గిడ్డంగిని మాత్రం సొసైటీ వారికి ఇవ్వడాని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి మాట్లాడుతూ... గ్రామ సభలో గ్రామస్థులు రైతులు రూర్బన్ పథకం ద్వారా నిర్మించిన గిడంగి గురించి ఇచ్చిన వినతి పత్రం తన పై అధికారుల సహకారంతో జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్తామని ఈ సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తామని తెలిపారు.

## గౌడ సంఘం కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా ఎల్లమ్మ పండగ ఉత్సవాలు

**సిరికొండ, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
మండల కేంద్రంతో పాటు చిన్నవాల్గోట్ గ్రామాలలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో రేణుక మాత ఎల్లమ్మ పండుగ ఉత్సవాల గత 5 రోజులుగా నిర్వహిస్తున్నారు.మంగళవారం ముగింపు సందర్భంగా మండల కేంద్రంలో బోనాలు, మంగళ హారతులతో ఇంటింటి నుండి తీసుకొని ఎల్లమ్మ తల్లి ఆలయంని చేరుకుని అమ్మవారికి బోనాలను సమర్పించారు. చిన్నవాల్గోట్ గ్రామంలో గౌడశెట్టి వారితో మేక గావు,బోనాలు ఎల్లమ్మ తల్లికి సమర్పించారు.గౌడ సంఘం కుటుంబ సభ్యులతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరంతీర్థ ప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమంలో సిరికొండ,గౌడ



సంఘం అధ్యక్షులు హన్మగౌడ్,కోశాధికారి రాజేందర్ గౌడ్,సభ్యులు రాజ గణేష్ గౌడ్,రామస్వామి గౌడ్, లక్మి నారాయణ గౌడ్,రాజేందర్ గౌడ్, రాజగౌడ్, రామగౌడ్, పెంటగౌడ్, రాజ్ బహదూర్ గౌడ్,నాగభూషణం గౌడ్,గంగాధర్ గౌడ్,సురేష్ గౌడ్,మోహన్ గౌడ్,రమణ గౌడ్,వీను గౌడ్,శేఖర్ గౌడ్,రాజా గౌడ్,కుటుంభ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీ లో విద్యార్థి మరణం పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పర్యటించాలి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 16:** అఖిలభారత ప్రగతిశీల విద్యార్థి సంఘం (Aipsu) ఈ సందర్భంగా AIPSU జిల్లా నిజామాబాద్ బాధ్యులు బోడ. అనిల్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోని బాసర త్రిబుల్ ఐటీ లో అరవింద్ అనే విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్పందించి నేరుగా పర్యటించాలని అన్నారు గతంలో విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పుడు నేరుగా పర్యటించిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు ఈ మరణాలపై స్పందించి అక్కడ ఉన్నటువంటి సమస్యల్ని పరిష్కరించే విధంగా చూడాలని అన్నారు గత ప్రభుత్వం విద్యారంగం పైన ఏ విధమైన తీరు ఉందో అదేవిధంగా విద్యారంగం గురించి కనీసం ఒక్క మాట కూడా మాట్లాడకుండా అసెంబ్లీ సమావేశాలలో ఇతర అంశాల పైన స్పందించి విద్యా రంగంపై మౌనంగా ఉన్నారు నూతన ప్రభుత్వ హయాంలో కూడా అదే తీరు కనిపిస్తుంది అనేక సమస్యలు ఉన్న ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బాసర త్రిబుల్ ఐటీ లో ఉన్నటువంటి సమస్యల్ని ప్రక్షాళన చేయాలని లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలుగా బాసర త్రిబుల్ ఐటీ ని ముట్టడించాల్సి ఉంటుందని అన్నారు

## ఆర్మూర్ ఎంపీపీ, మండల అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా..

*- పలువురు బిఆర్ఎస్ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు సీనియర్ నాయకులు కాంగ్రెస్ లో చేరిక.*

**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) ఏప్రిల్ నెలలో 16:** ఆర్మూర్ ఎంపీపీ పస్క నర్సయ్య,పార్టీ అధ్యక్షులు ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు ఎంపీటీసీ లు, మాజీ సర్పంచులు, మండల నాయకులు బిఆర్ఎస్ పార్టీ పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి సమక్షంలో భారీ సంఖ్యలో టిఆర్ఎస్ ను విడిచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలపరచి ప్రజాస్వామ్యానికి మద్దతు ఇచ్చుట కొరకు,



బి.ఆర్.ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని ఆర్మూర్ ఎంపీపీ పస్కా నర్సయ్య, ఆర్మూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి లు తెలిపారు, మాతో పాటు మండల ఎంపీటీసీ లు, పలువురు సీనియర్ నాయకులు కూడా కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు.ఇన్ని రోజుల ప్రయాణంలో మాకు రాజకీయంగా సహకరించిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముప్కాల్ పాఠశాలలో తప్పిన పెను ప్రమాదం

ముప్కాల్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్నం ఆకస్మాత్తుగా జరిగిన అగ్ని ప్రమాదంలో పెను ప్రమాదం తప్పింది. పాఠశాల వెనుక వైపున ఎవరో ఒకరు ఆకతాయిలు నిప్పంట0చడమతో పెద్ద ఎత్తున మంటలు లేచి తరగతి గదిలో కి మంటలు రావడం తో స్థానికులు అక్కడికి చేరుకొని అర్పడానికి ప్రయత్నం చేశారు. అయినప్పటికీ మంటలు ఆరలేదు.కంప్యూటర్ ల్యాబ్ యొక్క కిటికీ పూర్తిగా కాలి పోవడంతో అప్రమత్తం అయిన స్థానికులు, పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుడికి సమాచారం ఇవ్వడం తో వారు స్థానికుల సహాయం తో మంటలు అర్పివేశారు.చుట్టూ ప్రక్కల ఇళ్లకు కూడా పెను ప్రమాదం తప్పింది. దీంతో స్థానికులు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగక పోవడం తో ఊపిరి పీల్చికున్నారు.

## వన్ టైం ఛాన్స్ ను సద్వినియోగం చేసుకోండి తెలంగాణ యూనివర్సిటీ సీఈఓ వెల్లడి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం వన్ టైం ఛాన్స్ ను అవకాశం కల్పించినట్లు తెలిపారు అపరాధ రుసుము లేకుండా మే రెండో తేదీ వరకు చెల్లించవచ్చని అన్నారు2016-2017,2017-2018,2018-2019 సంవత్సర విద్యార్థులు ఫెయిల్ అయిన విద్యార్థుల అవకాశం వినియోగించుకోవాలని తెలిపారు

## విద్యార్థులు ఉచిత తైక్వాండో తరగతులను సద్వినియోగించుకోండి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 16:** నిజామాబాద్ నగరంలోని గంగస్థాన్ ఫేస్ 2లో గల సొసైటీ పార్క్ లో జేసిఐ ఇందూర్ ఆధ్వర్యంలో విద్యార్థుల కు వేసవి సెలవుల దృష్ట్యా ఉచిత తైక్వాండో శిక్షణ తరగతులను జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు బాజిరెడ్డి జగన్ ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో జేసిఐ ఇందూర్ అధ్యక్షుడు, తైక్వాండో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. మనోజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ నేటి సమాజం లో విద్యార్థుల ఆత్మ రక్షణ కు తైక్వాండో క్రీడ ఎంతో



అవసరం అన్నారు. నేడు ఇక్కడ ఉచిత తైక్వాండో శిక్షణ తరగతులు ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ శిక్షణ నెల రోజుల పాటు నిర్వహిస్తామన్నారు.ఈ శిక్షణను కాలనీ వాసులు, చుట్టుపక్కల ప్రాంతాల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జైపాల్ పాల్గొన్నారు.